క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

అర్వపల్లి: అర్వపల్లిలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మండల పంచాయతీ అధికారి టి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు సర్వేకు రానివారు వెంటనే సర్వేకు వచ్చి చేయించు కోవాలని సూచించారు. సర్వేకు గడువు పూర్త యినప్పటికి అందుబాటులో లేని దరఖాస్తు దారుల కోసం మళ్లీ సర్వేను చేయడం జరుగు తుందని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి దేవులపల్లి నవీన్‌రెడ్డి, బిల్ కలెక్టర్ సాయిని యాగానందం పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండ

అర్వపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన మూడావత్ సుధాకర్ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో వైద్యం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసు కోగా రూ.60వేలు మంజూరయ్యాయి. కాగా ఈచెక్కును ఆదివారం బాధిత కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దోరెపల్లి మధు, రమావత్ లాలు, తవిటి వెంకన్న, శ్రీరాముల సంపత్, సాయికుమార్, పండు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దాతలు

చివ్వెంల(సూర్యాపేట) :మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన యలకపల్లి సైదులు, నీరజల చిన్న కుమార్తె హరిత 19వ జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం, ఆదివారం మండల పరిధిలోని కుడకుడ గ్రామ శివారులోని ఆలేటి ఆటం అనాధశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మందికి అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వహకురాలు దేవరశెట్టి వనజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమార్చన

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం దర్పనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవాలలో 21వ పాశురాన్ని అనుసరించి పూజలు జరిపారు. మహిళలు మంగళహారతులతో వచ్చి గోదాదేవికి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే భక్తి గీతాలు ఆలపించి పారాయణం పఠించారు. కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన ఏపూరి వీరమల్లమ్మ అనారోగ్యంతో మరణించారు.ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం సతీష్ గౌడ్ రూ.5 వేలు, 50కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు వేణురావు, దామోదర్‌రెడ్డి, వీరారెడ్డి, వీరమల్లు, వీరయ్య, అవిలయ్య, వెంకన్న, శంకర్, మహేష్, ఎల్లయ్య, సత్తయ్య, రమేష్ గౌడ్, యాకన్న, చిన్న గౌడ్ కృష్ణ, గౌరయ్య పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

భానుపురి (సూర్యాపేట) : అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎలుగురి గోవింద్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సీతారాంపురం లో జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎంతో కాలం నుంచి ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే వేగవంతం చేసి ఇల్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం పార్టీ వన్ టౌన్ పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, మామిడి పుల్లయ్య, పిట్టల రాణి, ఒట్టే ఎర్రయ్య, కప్పల సత్యం, మాధగోని మల్లేష్, టేకుల సుధాకర్, రాచూరి జానకిరాములు, పోతురాజు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హామీ హర్షణీయం


మాట్లాడుతున్న అవిలుమల్ల యాదవ్

మద్దిరాల : నూతనకల్లు, మద్దిరాల మండలాల మధ్యలో జూనియర్ కాలేజి ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ హామీ ఇవ్వడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు.ఆధివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బోబ్బలి వెంకన్న,పాలబిందెల శ్రీనివాస్,కూజ ఎల్లేష్,చెన్ను నాయక్,రమేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం బోర్డుకే పరిమితమా

- అర్వపల్లిలో జెడ్పీహెచ్‌ఎస్‌లో అసంపూర్తిగా ప్రాంగణం పనులు
- క్రీడాస్థలంలో పెరుగుతున్న జమ్మి
- క్రీడా మైదానంగా మార్చి అన్ని పరికరాలు సమకూర్చాలని వినతి
- 350 మంది విద్యార్థులకు ఆటలకు ఆటంకం



జడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటుచేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణ బోర్డు


జమ్మితో నిండి ఇలా....

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలంలో అత్యధిక మంది విద్యార్థులు విద్యనభ్యసించే అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటుచేసిన క్రీడాప్రాంగణం కేవలం బోర్డుకే పరిమితమైంది. మండల కేంద్రంలో ఉన్న ఈపాఠశాలలో 350మందికి పైగానే విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. దీనికితోడు ఈ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్(పీడీ) కూడా ఉన్నారు. కాని గత ప్రభుత్వ హయాంలో ఈ పాఠశాలలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశారు. ఇందులో పాఠశాల ఎదుట క్రీడాప్రాంగణం పేరుతో బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే పాఠశాలలో సుమారు రెండెకరాల వరకు ఖాళీ స్థలం ఉండగా అందులో కొంత స్థలం నందు క్రీడా ప్రాంగణం కొనం మట్టిపోసి చదును చేయించారు. అలాగే ప్రాంగణంలో భాగంగా కేవలం వాలీబాల్ కోర్టును మాత్రమే నిర్మించారు. మిగిలిన ఏకోర్టులు కూడా ఇంత వరకు ఏర్పాటు కాలేదు. అలాగే ఎలాంటి క్రీడా పరికరాలు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థులు క్రీడలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది.

జమ్మితో నిండిన పాఠశాల ఆవరణ

ఇక్కడి పాఠశాల ఆవరణలో క్రీడా మైదానానికి సరిపోను స్థలం ఉన్నప్పటికి దానిని వాడుకలోకి తేవడంలేదు. ఈస్థలం వర్షపు నీరు, జమ్మితో నిండి ఉంది. కొద్ది స్థలంలో మాత్రమే వాలీబాల్ కోర్టు ఒక్కటి మాత్రమే ఏర్పాటు చేశారు. పిల్లలు ఈఒక్క ఆట మాత్రమే ఆడుకోవాల్సి వస్తుంది. పాఠశాలలో పీడి ఉన్నా పిల్లలు ఆడుకోలేని పరిస్థితి నెలకొంది. క్రీడాప్రాంగణంలో ఏర్పాటు చేయాల్సినవి ఏవీ ఏర్పాటు కాలేదు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు అన్ని ఆటల్లోనూ ప్రతిభ చూపుతున్నారు. సరిపోను క్రీడా ప్రాంగణం లేకపోవడం, క్రీడా పరికరాలు లేక పిల్లలు ఏ ఆటలు ఆడుకోలేక పోతున్నారు. ఇప్పటికై నా అధికారులు పాఠశాల ఆవరణలోని స్థలాన్ని చదును చేయించి క్రీడాప్రాంగణంగా తీర్చిదిద్ది అన్ని క్రీడా కోర్టులను ఏర్పాటు చేసి తగు క్రీడా పరికరాలను అందుబాటులో ఉంచాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

క్రీడా సామగ్రి ఏర్పాటు చేయాలి

మా పాఠశాలలో క్రీడా మైదానానికి కావాల్సిన స్థలం ఉంది. ఈ స్థలంలో వర్షపు నీరు నిలిచి జమ్మితో నిండిపోయింది. ఆటలు ఆడుకోవాలని ఉన్నా క్రీడా ప్రాంగణం లేకపోవడం, క్రీడాసామగ్రి లేదు.

– అస్లాం, 9వ తరగతి విద్యార్థి



బిల్లు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి

తాను సర్పంచ్‌గా ఉన్నప్పుడు క్రీడాప్రాంగణం మంజూరు కాగా పాఠశాలలో కొంత స్థలంలో చదును చేయించి మట్టిపోయించి బాగుచేయించాను. వాలీబాల్ కోర్టు, క్రీడాప్రాంగణం బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది.

–బైరబోయిన సునితరామలింగయ్య, మాజీ సర్పంచ్



బస్ డిపో నిర్మించాలని దీక్ష


తిరుమలగిరిలో దీక్ష చేస్తున్న బస్ డిపో సాధన కమిటీ సభ్యులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ కడెం లింగయ్య మాట్లాడుతూ తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని, డిపో నిర్మాణానికి అవసరమైన భూమిని ఇవ్వడానికి దాతలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షను గుర్తించి డిపో ఏర్పాటు చేయాలన్నారు. డిపో ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రజా ప్రతినిధులు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. డిపో ఏర్పాటయ్యేంత వరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మాజీ సర్పంచ్ కందుకూరి సోమయ్య, ఎస్.కె.పాషా, వై.ధీన్‌దయాళ్, రామ్‌ప్రభు, కందుకూరి సోమయ్య, యాదగిరిరావు, లక్ష్మయ్య, గంట సతీష్, వంగరి బ్రహ్మం, కొండా సోమయ్య, యాదగిరి, వీరయ్య, శ్రీను, ప్రకాష్, గఫార్, షకీల్, లింగయ్య, రమేష్, రామ్మూర్తి, వెంకటయ్య, బుచ్చిమల్లు, ప్రవీణ్, సుభాష్, శేఖర్, లింగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

రైతుల ఆగ్రహానికి గురికాకతప్పదు


తుంగతుర్తిలో మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులందరికి ఎకరానికి రూ.15వేలు రైతు భరోసా ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత ఎకరాకు రూ.12000 మాత్రమే ఇస్తామని క్యాబినెట్‌లో తీర్మానం చేయడం రైతులకు నమ్మకద్రోహం చేసిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతాంగాన్ని మోసం చేసిన ముఖ్యమంత్రి రైతుల ఆగ్రహానికి గురికాకా తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం . రైతులు పండించు కోవడానికి కావాల్సిన కరెంట్ సరిగా ఇవ్వలేదని, సరియైన సమయానికి కాలువల్లో ప్రాజెక్టుల ద్వారా నీరు ఇవ్వడం లేదన్నారు. ప్రజలను మభ్య పెట్టి సంవత్సరకాలం గడిపిన కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేసే విధంగా సంక్రాంతికి ఇస్తామన్నా రైతు భరోసా జనవరి 26కు వాయిదా వేశారని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండాగాని రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న రమేష్‌బాబు

సూర్యాపేట: నిరుపేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవాలని సువెన్ ఫార్మా హెడ్ ఎం. రమేష్‌బాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌లో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నీలాబాయిలింగానాయక్, సీఎస్ఆర్ ఇంఛార్జి పీఎస్ఎన్‌మూర్తి, హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, మెయింటెనెన్స్ పీజెరైడ్, ఇహెచ్ఎస పివి రమణ, ప్రొడెక్షన్ ఎంవి రమణ, డీవీఎస్ అడ్మినిస్ట్రేషన్ సైదులు, విజయచక్రునాయక్, జీవన్, శంకర్ నాయక్, శివరాంనాయక్, లింగానాయక్‌తో పాటు సువెన్ హెచ్ఓడీలు, ఉద్యోగులు, పరిసర ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నూతన కమిటీ ఎన్నిక

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో కరుణ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరుణ యువజన సంఘం అధ్యక్షుడిగా బొందకోళ్ల సురేష్, ఉపాధ్యక్షుడిగా సంగిశెట్టి ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా బూర్గుల అరవింద్, కోశాధికారులుగా గుంటూరు ప్రకాష్, ముదిగొండ ప్రశాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల సామెల్, గోడిశాల అనిల్, పెరమళ్ళ సునీల్, యాట ప్రకాష్, దామెర నవీన్, వల్లమల్ల ప్రవీణ్, వేల్పుల వెంకన్న, బందెల శేఖర్, ఇటుక చింటూ, పెరమళ్ళ నరేష్, కర్నె అఖిల్, కదారి మల్లయ్య, గౌతమ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

సభను విజయవంతం చేయాలి

నాగారం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల -7న జరిగే లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కళాకారుల రథయాత్ర కార్యక్రమాన్ని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి, మండలం ఇన్‌చార్జీ బొజ్జ సైదులు మాదిగ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ చిప్పలపల్లి మల్లేష్, మండల అధ్యక్షులు వంగూరి నరేష్, సోమయ్య, గద్దల సైదులు, వంగాల శేఖర్, నాగరాజ్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నూతనకల్: మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు గ్రామస్తులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గంట రవిశంకర్, రామకృష్ణ, రాచకొండ అయోధ్య, పాండవుల లింగయ్య, అశోక్, గంట మల్సూర్, మేడి మహర్షి, గంట కార్తీక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో బస్టాండ్ ఏర్పాటు చేయాలి

అర్వపల్లి:రెండు హైవేలకు కూడలైన అర్వపల్లిలో బస్టాండ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మండల అభివృద్ధి ఐక్యసాధన కమిటీ అధ్యక్షుడు మచ్చ నర్సయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఆదివారం అర్వపల్లిలో ఐక్యసాధన సమితి మండల సమావేశాన్ని నిర్వహించారు. ఐక్యసాధన సమితి నాయకులు ఈదుల వీరపాపయ్య, దాసరి భిక్షం, ఇరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా అనిల్

నాగారం : తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం యువజన విభాగం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన మొగగాని అనిల్‌గౌడ్, గుండగాని సుధాకర్‌గౌడ్‌లను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. కార్యక్రమంలో యల్మకంటి సోమయ్యగౌడ్, పులుసు హుస్సేన్‌గౌడ్, లింగాల మహేష్, రంగు నరేష్, జిల్లా మధు, నగేష్, పాదిల లింగయ్య, పాదిల అనిల్, సంతోష్, సందీప్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో సేవా పథకానికి ఎంపిక

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన జనార్దన్ తెలంగాణ స్టేట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో విధులు నిర్వర్తిస్తూ ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాలకు గాను రాష్ట్రస్థాయిలో విశిష్ట సేవ పథకానికి ఎంపికైనారు. ప్రస్తుతం ఈయన సికింద్రాబాద్ రిజినల్ పాస్‌పోర్టు కార్యాయలంలో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. స్టేట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన అత్యుత్తమమైన ఉద్యోగుల్లో జనార్దన్ సేవా పథకానికి ఎంపిక కావడం పట్ల తుంగతుర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి, 7వ తరగతి నుండి పదో తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆసక్తి కల్గిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోడి లింగయ్య తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 3వ తేదీ నుండి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఏప్రిల్ 13న నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అడ్మిషన్ కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయుటకు ఓసీ విద్యార్థులు రూ. 200లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీడబ్ల్యూసీ విద్యార్థులు రూ. 125లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుమలగిరి (తుంగతుర్తి) : డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆదివారం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మండల విద్యాధికారి ఐ.శాంతయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తండు ప్రభాకర్, మండల అధ్యక్షురాలు ఉమారాణి, వెంకటేశ్వర్లు, శ్రీలత, అంతయ్య, వెంకన్న పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి


క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎంపీ

చివ్వెంల(సూర్యాపేట) : తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామ శివారులోని శ్రీ లింగమంతుల స్వామి ఆలయ ప్రాంగణంలో యాదవ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. మరో నెల రోజుల్లో జాతర సమీపిస్తుండటంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం


ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో తుంగతుర్తి నియోజకవర్గం నందు ఎమ్మెల్యే మందుల సామేలు రూ.1500కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి చరిత్ర సృష్టించారని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సామేలు పదవికాలం ఏడాది పూర్తయిన సందర్భంగా జాజిరెడ్డిగూడెంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం, విజయోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అర్వపల్లిలో పెద్ద ఎత్తున బాణసంచాలు కాల్చి, ర్యాలి జరిపి, ఎమ్మెల్యే సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, గుడిపల్లి సోమిరెడ్డి, దాసరి సోమయ్య, బైరబోయిన మహరాజు, సైదులు, బద్దం యాదగిరి, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, బైరబోయిన సునితరామలింగయ్య, స్వాతిరవీందర్‌నాయక్, జాల నర్సయ్య, ఉగ్గం లింగరాజు, నాయకులు రత్నం మల్లేషం, అల్వాల వెంకటస్వామి, దిర్శనపు కృష్ణమూర్తి, పులిచర్ల ప్రభాకర్, పందిరి సురేందర్, మాదగాని విక్రం, ఎడ్ల సైదులు, కోమటి సోమయ్య, తిరుమలరావు, అక్కులు, జలేందర్, సైదుల కిరణ్, కుమార్, యాగయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన ఘనత సావిత్రిబాయి పూలేదే


మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న దృశ్యం

సూర్యాపేటటౌన్ : దేశంలోని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన ఘనత సావిత్రిబాయి పూలేదే అని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాళ్ళకు సావిత్రిబాయిపూలే అవార్డులు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతోనే మహిళలు చైతన్యం చెందుతారని భావించిన మహాత్మాజ్యోతిరావుపూలే తన సతీమణి సావిత్రిబాయికి విద్య నేర్పించి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దాడన్నారు. కార్యక్రమంలో పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అధక్ష్యుడు జంగం కరుణాకర్, కోశాధికారి చింతపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు చంద్రయ్య, అనుములపురి జానకిరాములు, బొల్లెద్దు వెంకన్న, సభ్యులు పెరుమాళ్ళ శ్రీనివాస్, వీర్లాల వేణు బలరాం, బొల్లెద్దు దశరథ, బొల్లెద్దు బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి


మాట్లాడుతున్న రాంబాబుగౌడ్

సూర్యాపేట : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఇటీవల జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకార్ ని అతి క్రూరంగా హత్య చేసి, సెప్టిక్ ట్యాంక్ లో పడేసిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఐతబోయిన రాంబాబు గౌడ్ కార్యదర్శి బుక్క రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఛత్తీస్‌ఘడ్ బీజాపూర్, బస్తర్ దండకారణ్యంలో ఉన్న ఆదివాసీల సమస్యలను వెలికి తీయడంలో, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా ముఖేష్ చాలా కీలకంగా ఉండేవాడని, దండకారణ్యంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య జరుగుతున్న పోరాటంలో నలిగిపోతున్న ఆదివాసీల హక్కుల కోసం జర్నలిస్టుగా ముఖేష్ జాతీయస్థాయిలో ముఖేష్ చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ముఖేష్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, దేశంలో జర్నలిస్టుల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టడానికి తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టు రక్షణ కోసం ప్రత్యేకమైన కఠిన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్వాయి జానయ్య, నాయిని శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, బుక్క ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం


విజేతలకు కరాటే బెల్టులు ప్రదానం చేస్తున్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి


విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేస్తున్న దృశ్యం

సూర్యాపేట: ప్రతి ఒక్కరి ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బేబీమూన్ హైస్కూల్‌లో సుమన్ షోటోఖాన్ కరాటే దూ అకాడమీ సీనియర్ కరాటే మాస్టర్ జెవి రమణ, ఆర్ సంతోష్ నిర్వహిస్తున్న కరాటే శిభిరంలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టుల్లో ఎల్లో బెల్ట్ 20, ఆరెంజ్ బెల్ట్ 20, గ్రీన్ బెల్ట్ 08, బ్లూ బెల్ట్ 02, పర్పుల్ 01 విజేతలకు ఆయన కరాటే బెల్టులు ప్రదానం చేసి మాట్లాడారు. జపాన్‌లో మొదలైన మార్షల్ ఆర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ప్రచురణ చెందిందని తెలిపారు. నాకు ఒక కోరిక ఉండే మార్షల్ ఆర్ట్ నేర్చుకోవాలని ఆ కోరికను తీర్చుకోలేకపోయాను నా కుమారునికి కూడా మార్షల్ ఆర్ట్‌లో శిక్షణ ఇప్పిస్తున్నన్నారు. నేటి సమాజంలో అమ్మాయిలు ధైర్యంగా బ్రతకాలంటే తప్పకుండా ఇలాంటి ఆత్మస్థైర్యాన్ని నింపే కరాటే, తైక్వాండో, మార్షల్ ఆర్ట్ ప్రతి ఒక్క అమ్మాయికి నేర్పించాలని సూచించారు. బెల్టుల ప్రధానోత్సవంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, వీరన్న నాయక్, అబ్దుల్ రహీం, కరుణాకర్‌రెడ్డి, కరిముల్లా బిగ్ జావిద్, పందిరి మల్లేష్, నిఖిల్ నాయుడు, కుంభం రాజేందర్, మద్దెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. క

ప్రతి ఒక్కరూ మార్షల్ ఆర్ట్ కరాటే నేర్చుకోవాలి

సూర్యాపేటటౌన్ : ఆత్మరక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. సుమన్ షాటో ఖాన్ స్పోర్ట్స్ దూ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ జెవి రమణచే సంవత్సరం పాటు శిక్షణ తీసుకున్న విద్యార్థులకు ఆదివారం స్థానిక బేబీమున్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరాటే బెల్టులు, సర్టిఫికెట్లను ప్రదానం చేసి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కరాటే పేరొందిందని, సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులు శిక్షణ తీసుకోవడం అభినందనీయమన్నారు. కరాటే నేర్చుకుంటే మనల్ని మనం కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలో కరాటే మాస్టర్ జెవి రమణ చే శిక్షణ పొందిన 20 మంది ఎల్లో, 20 మంది ఆరెంజ్, 8 మంది గ్రీన్, ఇద్దరు బ్లూ, ఒకరు పర్పుల్ బెల్టులను సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, నాయకులు నూకల సుదర్శన్ రెడ్డి, అబ్దుల్ రహీం, కరాటే మాస్టర్లు ఆర్ సంతోష్,సూర్య ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

సూర్యాపేటటౌన్ : సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే చదువుల తల్లి అని, ఆమె నేర్పిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.ఆడం , బి.లాలు, వి.రమేష్,రమేష్ పాల్గొన్నారు.

సరోజనమ్మ మృతి తీరని లోటు

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : కొణతం సరోజినమ్మ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి తల్లి సరోజనమ్మ శనివారం మృతిచెందగా ఆదివారం మండలకేంద్రంలో ఆమె భౌతికయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్, గోపగానివెంకట్ నారాయణ, వై వెంకటేశ్వర్లు,తూడి నరసింహారావు, మర్ల చంద్రారెడి,ముద్దం కృష్ణారెడ్డి, బొల్లె జానయ్య, వెంకటరెడ్డి, అనిల్ రెడ్డి, బత్తుల ప్రసాద్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలోని పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 118 బాధిత కుటుంబాలకు పలు రకాల ప్రమాదాలు, అనారోగ్యంతో వైద్య ఖర్చుల నిమిత్తం వచ్చిన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వ్యతిరేకం కాదు

అర్వపల్లి: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు తాము వ్యతిరేకం కాదని తమ కష్టఫలితంగానే ఆయన తుంగతుర్తిలో అఖండ విజయం సాధించారని డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి అన్నారు. రామన్నగూడెంలోని వీకే ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన కాంగ్రెస్‌పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మోరపాక సత్యం, సతీష్‌రెడ్డి, శిగ నసీర్‌గౌడ్, గిరిబాబు, మాజీ సర్పంచ్ మద్ది పద్మ, గంట జయంత్, సంతోష్, లక్ష్మణ్, రణధీర్, దిర్శనపు యాదయ్యపాల్గొన్నారు.